# వినయశీలి 'సీఎస్ రామచంద్రన్'

## శత జయంతి కార్యక్రమంలో వక్తలు

ఖైరతాబాద్: ఇండియన్ సివిల్ సర్వీస్ (ఐసీఎస్) అధికారిగా దివంగత సీఎస్ రామచంద్రన్ ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని పలువురు వక్తలు కొనియాడారు. ఆయన ఎంతో వినయం, నెమ్మది గల గొప్ప వ్యక్తి అని అన్నారు. ఆయన శత జయంతి ఉత్సవాలు మంగళవారం సాయంత్రం సోమాజిగూడ లోని అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కి)లో జరిగాయి. కార్యక్రమంలో భాగంగా రామచంద్రన్ జీవితంపై ఆయన కుమార్తె విశ్రాంత ఐఏఎస్ అధికారిణి గాయిత్రి రాసిన పుస్తకాన్ని 102 ఏళ్ల ఐసీఎస్ అధికారి వి.కే.రావు ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్రాంత ఐఏఎస్ అధికారులు టీఎల్ శంకర్, ఎం.గోపాలకృష్ణ, ఎస్.చక్రవర్తి, ఇతర ఆప్తులు పార్థసారథి, డా.ఏపీ రంగారావు తదితరులు రామచంద్రన్‌తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఇద్దరు కుమారులు, కుమార్తె ఐఏఎస్‌లుగా, మరో కుమారుడు ఇండియన్ ఆడిట్ కంట్రోలర్‌గా కొనసాగారన్నారు. ఆయన సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎంతో విస్తృతంగా పాల్గొన్నారని, అదే సమయంలో ఎంతో ఆధ్యాత్మిక చింతన గల వ్యక్తి అన్నారు.